నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12

నిర్యాణము



కొరివి ఆడబిడ్డ ఉపాధ్యాయుడైన శ్రీ ముల్క రామనర్సయ్య గారి సహధర్మచారిణిగా 1970లో గంధంపల్లి గ్రామాన కాలిడి అర్ధ శతాబ్దంపైగా ఇదే గ్రామంలో జీవనం కొనసాగిస్తూ ఈ గ్రామంతో అనుబంధాన్ని పెంచుకొని ఊరందరి ఆప్యాయతను పంచుకుని పురజనులందరికీ జీవిత పాఠాలు వల్లించి పంతులమ్మ గారిగా పరిమళించి మానవ సంబంధాలకు చిరునామాగా మారి ఆకస్మికంగా 05-11-2023 ఆదివారం మరపుకు తావులేని జ్ఞాపకాలను మిగిల్చి దివికేగిన మమతల మారాజ్ఞి మా మాతృమూర్తి

శ్రీమతి ముల్క విజయలక్ష్మి (పంతులమ్మ గారి)

ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ అశ్రునివాళి..

తేది. 15-11-2023 బుధవారం దశదినకర్మ జరుపబడును.

కార్యస్థలం : స్వగృహము, గ్రా॥ గంధంపల్లి, మం॥ బయ్యారం, జి॥ మహబూబాబాద్.

కావున తామంతా విచ్చేసి మా అమ్మగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.

కీ॥శే॥ శ్రీమతి ముల్క విజయలక్ష్మిగారు (పంతులమ్మ గారు)

శోకతప్త హృదయాలతో..

భర్త : ముల్క రామనర్సయ్య

కుమారుడు-కోడలు :

ముల్క సురేష్ కుమార్-సుమతిభాను

ముల్క జగన్ కుమార్-వినయభాను

సహపంక్తి భోజనం : మ॥ 12.00 గం.లకు

- మంత్రి దయాకర్‌రావు పిలుపుతో 'లక్ష'ణంగా తరలివచ్చిన సకల జనులు
- మద్దతుగా బారులు కట్టిన కుర్రకారు.. జాతరను తలపించిన సభా ప్రాంగణం
- సభ గ్రాండ్ సక్సెస్.. బీఆర్ఎస్ శ్రేణుల్లో నయా జోష్

- మధ్య పేజీలో

సీఎం కేసీఆర్‌కు పాలకుర్తి ప్రజల బ్రహ్మరథం

# అధినేతకు జన హారతి

తొర్రూరులో పాలకుర్తి నియోజకవర్గ సభకు పోటెత్తిన గులాబీదండు



పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరులో మంగళ వారం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసి పోరాటాల పురిటిగడ్డ పాలకుర్తి పులకించిపోయింది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టగా, మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపుతో పోటెత్తిన అభిమానులు, ప్రజలను చూసి బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండింది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ఈలలు, చప్పట్లతో సభికుల నుంచి మద్దతు వెల్లువెత్తింది. పాలకుర్తి నియోజకవర్గ దారులన్నీ గులాబీమయం కాగా, సభావేదికపై కళాకారుల ఆటపాటలు, ప్రదర్శనలు కట్టిపడేశాయి.

- తొర్రూరు, నవంబర్ 14



పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న ప్రజలు



ఎర్రబెల్లి గెలిస్తే

# రైతుబంధు 16వేలు

కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయం

- ఏది కావాలో మీరే తేల్చుకోండి..
- దయాకర్‌రావును చెక్‌డ్యాంల రావు అంటం
- పాలకుర్తి పోరాటాల పురిటి గడ్డ
- నేను చెప్పిన విషయాలపై చర్చ పెట్టాలె
- ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలె..
- పాలకుర్తి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

12

'బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలిస్తే రైతుబంధు రూ. 16వేలు వస్తది.. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయమవుతది.. ఏది కావాలో మీరే తేల్చుకోవాలె.. పాలకుర్తి పోరాటాల పురిటి గడ్డ.. ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలె' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద మంగళ వారం నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య మంత్రి మాట్లాడుతూ ఏసీ రూముల్లో ఉండే వాళ్లు కావాలా? ఎప్పుడూ ప్రజల కోసం ఎండలో ఉండే ఎర్రబెల్లి కావాలా నిర్ణయించుకోవాలని సూచించారు. మంచి ప్రభుత్వం వస్తేనే ఐదేండ్లు ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల గుణగణాలను చూసి, అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్ర చూసి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో పాలు పంచుకోని కాంగ్రెస్ అభ్యర్థులు ఇప్పుడొచ్చి ఏదో చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, కరోనా కష్టకాలంలో పాలకుర్తి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

- మహబూబాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ)



పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

## పదేళ్లలో రూ.వెయ్యి కోట్లతో మానుకోట అభివృద్ధి

- కేసీఆర్‌ను నమ్మినం, తెలంగాణ తెచ్చిండు, అభివృద్ధి చేసిండు
- శంకర్‌నాయక్‌ను ఆశీర్వదించండి.. పెద్ద పాలేరుగా సేవ చేస్తాడు
- ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- మంత్రి సత్యవతి రాథోడ్



వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి సత్యవతి

10